పిచ్చుకలను కాపాడుకోవాలి

● ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

మహబూబాబాద్ అర్బన్: 2010 మార్చి 20 నుంచి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పిచ్చుకల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు వెంకటేశ్వర్లు పిచ్చుకలపై డాక్యుమెంటరీ ప్రదర్శించి విద్యార్థులకు వివరించారు. కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న వృక్షశాస్త్ర విద్యార్థులు నవ్య, అఖిల, ఉదయశ్రీ, ఉష, వీరాసింగ్, శ్రావణి, అధ్యాపకుడు టి.యుగేందర్ ఆధ్వర్యంలో జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మమత, రామరత్నమాల, బొంద్యాలు, రాజేందర్, మల్లేశం, నరహరి, రామ్‌రెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు



పెద్దవంగర: పిచ్చుక గూళ్లను చూపుతున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దవంగర: పిచ్చుకల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని మండల నోడల్ హెచ్‌ఎం బుదారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో జీవశాస్త్రం బోధించే గైడ్ టీచర్ శ్రీధర్ విద్యార్థులచే పలు రకాల పిచ్చుక గూళ్లను తయారు చేసి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. వేసవి నేపథ్యంలో వాటి దహార్తి తీర్చేందుకు వాటర్ ఫీడర్‌ను కూడా అందుబాటులో పెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు.. మన ఇంటి చుట్టూ ఉన్న పిచ్చుకలను కాపాడుకోవాలని, వాటి మనగడకు అవసరమైన గూళ్లు, ఆహారం, నీరు ఇంటి పరిసరాలల్లో అందుబాటులో పెట్టాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ లింగం, సదయ్య, తఖీపాషా, యాకన్న, అంజయ్య, సువర్ణ, హైమ, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక శివాలయంలో వైభవోపేతంగా పార్వతీ రామలింగేశ్వరస్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు పెనుగొండ అనిల్‌కుమార్ నేతృత్వంలో అర్చకులు విజయ్, అభిలాష్, తేజ, బాలకృష్ణ, శ్రీకాంత్‌లు కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, బండెల సంజీవరెడ్డి, చిన్నం గణేష్, ఆలయ ఈఓ సత్యనారాయణ వీరభద్రస్వామి ఆలయం నుంచి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ శివాలయానికి తీసుకొచ్చారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులు పొన్నాల సందీప్ కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పించారు. మధ్యాహ్నం 1.25 గంటలకు మాంగళ్యధారణ కార్యక్రమాన్ని జరిపించారు.



మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు

క్రషర్ క్వారీ పనులు నిలిపివేయాలి



తహసీల్దార్‌తో వాగ్వాదం చేస్తున్న తండావాసులు

నెల్లికుదురు: మండలంలోని నల్లగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వెంకటేశ్వర క్రషర్ క్వారీని వెంటనే నిలిపివేయాలని బాధిత గిరిజనులు గుగులోతు హచ్చు, వెంకన్న కోరారు. ఈమేరకు బుధవారం వారు తహసీల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రషర్ నిర్వహణలో భాగంగా పెద్దపెద్ద బాంబులతో బ్లాస్టింగ్ చేస్తున్నప్పుడు చుట్టు పక్కల ఉన్న ప్రజల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయన్నారు. అంతేకాక పంటలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్ క్వారీపై వచ్చిన ఫిర్యాదుతో మైన్స్ శాఖకు జాయింట్ సర్వేకు రాసి పంపినట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. కార్యక్రమంలో విజయ్, పాండు, శంకర్, మేటు, గోపా, పూల్‌సింగ్, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు వెలుగు శ్రావణ్, జలగం ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో బుధవారం ముఖ్యనాయకుల సమావేశానికి శ్రావణ్, ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ.. భగత్‌సింగ్ వర్ధంతి, జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. దేశ ప్రజల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఈనెల 23న జరగనున్న భగత్ సింగ్ వర్ధంతిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మెక వెంకటేష్, తోట రమేష్, వికాస్, నాగబాబు, వరుణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పోలింగ్ కేంద్రం పరిశీలన

గంగారం: మండలంలోని పుట్టల భూపతి, తిరుమలగండి, గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ను బుధవారం సీఐ బాబురావు పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఎస్సై రవి కుమార్‌కు సూచించారు.

ఎన్నారై రూ.5లక్షల విరాళం

గార్ల: ఓ ఎన్నారై తాను పుట్టిన ఊరుపై మమకారంతో గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలకు రూ.5లక్షల విరాళం బుధవారం అందజేశాడు. గార్ల మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ అమెరికాలో ఉంటున్నాడు. గ్రామస్తులు సత్యనారాయణకు ఫోన్ చేసి విషయం తెలిపారు. వెంటనే ఎన్నారై స్పందించి గ్రామస్తుల ఖాతాలో రూ.5లక్షలు విరాళంగా అందజేశాడు. గ్రామస్తులు వెంకటరమణ, హనుమంతరావు, వీరభద్రం, ఇమ్మడి గోవింద్, శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా స్వాధీనం

డోర్నకల్: ఓ మహిళ అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు డోర్నకల్ ఎస్సై సంతోష్‌రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని బోరింగ్ తండా శివారు ఇస్రాతండాలో అక్రమంగా తరలిస్తున్న ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని వాంకుడోత్ సుజాత అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దుబ్బతండాలో 8లీటర్లు..

దంతాలపల్లి: మండలంలో 8లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయితీ పరిధిలోని దుబ్బతండాలో వారి పొలాల వద్ద అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే పక్కా సమాచారంతో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుగులోత్ సంతోష్, గుగులోత్ రాజేందర్, గుగులోత్ ఫకీర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

మరిపెడ రూరల్: పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం పురుషోత్తమం రెడ్డి అన్నారు. మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లకు రూ.5లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పురుషోత్తం రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కందిబండ ప్రసాద్, శశినందన్ రెడ్డి, అజిత్ కుమార్‌రెడ్డి, భీమ్ రెడ్డి, రామకోటయ్య, పాశం వీరయ్య, వాసంశెట్టి రమేష్, ఈర్ల రవి, బుక్క సురేష్, పాధూరి శ్రీనివాస్‌రెడ్డి, కావేటి గణేష్, గణేష్, గుగులోతు శ్రీను పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పౌష్టికాహారంతో ఆరోగ్యం



మహబూబాబాద్ రూరల్: పోషణ పక్వాడాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

మహబూబాబాద్ రూరల్: చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని అప్పుడే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ డి.పద్మావతి అన్నారు. మండలంలోని మాధవాపురం సెక్టార్ పరిధిలోగల మల్యాల అంగన్‌వాడీసెంటర్ ఆవరణలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం శకుంతల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని అంగన్‌వాడీసెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈమేరకు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ గంగాభవాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సువర్ణ, కార్యదర్శి మధు, అంగన్‌వాడీ టీచర్స్ రజిని, లలిత, నిర్మల, వసంత, నాగేంద్ర పాల్గొన్నారు.

గూడూరు: అంగన్‌వాడీ కేంద్రాలలో లభించే పోషకాహారం చిన్నారులకు అందించాలని సూపర్‌వైజర్ అనిత, టీచర్ భారతి అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం అంగన్‌వాడీ కేంద్రంతో పాటు పలు కేంద్రాలలో పోషణ పక్వాడా నిర్వహించారు. కార్యక్రమంలో సరోజ,అనూష పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పోషకాహారంతోనే బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని నీలికుర్తి సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్లు తొట్టి అరుణ, భాషిపంగు ఉమ అన్నారు. నీలికుర్తి జీపీ సెక్టార్‌లోని రేఖ్యతండా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణపక్షం, అన్నప్రాసన, పోషణ ప్రతిజ్ఞ, హ్యాండ్ వాష్ కార్యక్రమాల నిర్వహించారు.

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి



మహబూబాబాద్ రూరల్: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దేవేందర్

మహబూబాబాద్ రూరల్: ప్రజా ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులతోపాటు పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ డిమాండ్ చేశారు. ప్రజాఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని కోరుతూ మండలంలోని లక్ష్మిపురం (బి) గ్రామంలో బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి పోస్టర్ ఆవిష్కరించి దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీశ్, భూక్యా శారద, మాజీ వార్డు సభ్యురాలు చారి విమల, ధరావత్ వెంకన్న పాల్గొన్నారు.

పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి

నెల్లికుదురు: పూసపల్లి కుట్ర కేసు దుర్మార్గమైనదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటి గజ్జి లింగన్న విమర్శించారు. ఈమేరకు మండల కేంద్రంలో కుట్ర కేసును ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర కమిటీ విడుదల చేసిన వాల్ పోస్టర్లను ఆయన బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, నాయకులు భద్రయ్య పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

చిన్నగూడూరు: పార్లమెంట్ ఎన్నికల్లో అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించేది లేదని సీఐ బి. హతిరాం అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సీఐ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల పరిధిలోని సస్పెక్ట్‌లు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రౌడీషీటర్లు ఎటువంటి గొడవలు చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రమ్యాస్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడ: సైబర్ నేరగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దిలీప్ సూచించారు. మండలంలోని సాదిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన పోలీసు కళాజాతా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలు జరిగే విధానం ప్రజలకు వివరించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యత, మద్యం, గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాలను కళాకారులు నాటకాల రూపంలో వివరించి చైతన్యం చేశారు.



చిన్నగూడూరు: రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ హతిరాం

సంక్షిప్త సమాచారం

ఏఈగా ప్రవీణ్ బాధ్యతలు



దంతాలపల్లి: విద్యుత్ ఏఈగా మంగళపల్లి ప్రవీణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో పనిచేసి బదిలీపై దంతాలపల్లికి వచ్చారు.

కొమ్మలమ్మకు ముడుపు తరలింపు

కొత్తగూడ: మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ప్రతీ హోలికి నిర్వహించే కొమ్మలమ్మ జాతరకు గోపాలపురం గ్రామానికి చెందిన వాసం వంశీయులు బుధవారం ముడుపు తరలించారు. ఆదివాసీలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచే కొమ్మలమ్మ అమ్మవారికి ఎదురుయాట, కోడి తోపాటు ముడుపును వాసం వంశీయులు తీసుకెళ్లి సమర్పించిన అనంతరం జాతరలో పూజలు ప్రారంభం అవుతాయి. మూడు రోజులు జాతర కొనసాగుతుంది. కార్యక్రమంలో వాసం వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇటుకబట్టీలను తొలగించాలి

మరిపెడ: జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను తొలగించాలని స్థానికులు మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మరిపెడ నుంచి సూర్యాపేట వెళ్లే జాతీయ రహదారి పక్కన ఇటుకలను కాల్చుతుండడంతో మంటలు, పొగలు రోడ్డుపైకి వ్యాపించడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటుకబట్టీలను మూయించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని స్థానికులు ఊడుగుల రాజు, నగేష్, కృష్ణ, మీరా హుస్సేన్, యుగేంధర్ తెలిపారు.

ఎంపీ కవిత పరామర్శ..

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఎంపీ మాలోత్ కవిత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీ వెంట బీఆర్‌ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా ఉన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం



కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బిందెలలో నీళ్ల తెచ్చి, బొడ్రాయికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు రావుల రవిచందర్‌రెడ్డి, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు నరేటి సత్తయ్య, గొడిశాల వెంకన్న, నరేటి కొమురయ్య, బండి వెంకన్న, శీలం రాములు పాల్గొన్నారు.

గొల్లచర్లలో..

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామంలో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కట్టమైసమ్మతల్లికి కొబ్బరికాయ కొట్టి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళలు బొడ్రాయికి జలాభిషేకం చేశారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొత్తగూడ: మండలంలోని గోపాలపూర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 4క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై దిలాప్ తెలిపారు. చెన్నారావుపేట మండలం సూర్యపేటతండాకు చెందిన దరావత్ గోవర్ధన్, భుక్య జామ్లాలు ద్విచక్రవాహనాలపై తరలిస్తున్న బియ్యంతోపాటు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

సొసైటీ లావాదేవీలపై సమావేశం

గూడూరు: సొసైటీ లావాదేవీలపై మహాజనసభ సమావేశం నిర్వహించినట్లు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్ చైర్మన్ వేం శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మహాజనసభలో వారు మాట్లాడుతూ.. 2023-24సంవత్సరానికి సంబంధించిన సంఘం సభ్యులకు ఇచ్చిన రుణాలు, రికవరీ, ఎరువుల అమ్మకాలు తదితర వాటిపై చర్చించారు. కార్యక్రమంలో 11 మంది డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మహబూబాబాద్ రూరల్: పట్టణ శివారులోని రాళ్ల వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని మూడ్ కుమార్, జమ్ముల దిలీప్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చల్ల అరుణ బుధవారం రాత్రి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని భవానీ నగర్ తండా ప్రాంతంలోని డ్రెయినేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతోపాటు దుర్వాసన వస్తుండగా టౌన్ ఎస్సై అరుణ సంఘటన స్థలానికి చేరుకుని వ్యక్తి మృతదేహాన్ని బయటకు తీయించి ఖననం చేయించినట్లు పేర్కొన్నారు.

ఓటరు సంకల్ప పత్రాల అందజేత



విద్యార్థులకు సంకల్ప పత్రాన్ని అందజేస్తున్న రమణాచారి

పెద్దవంగర: ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోగలుగుతామని ఏపీఎం రమణాచారి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులతో బుధవారం తెలంగాణ ఓటర్ సంకల్ప పత్రాన్ని పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలువిధాలుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా పదో తరగతి విద్యార్థుల నుంచి ఆరో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఓటు వేయించడానికి 'తల్లిదండ్రుల సంకల్ప పత్రం' పేరిట కరపత్రాలను విద్యార్థులకు అందజేశామన్నారు. వాటిపై విద్యార్థుల తల్లిదండ్రుల సంతకాలు చేయించుకొని వచ్చిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

కుక్కల బెడదను నివారించాలి

గార్ల: గార్ల పట్టణంలో కుక్కల బెడదను నివారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి, పగలు వీధుల్లో, రోడ్లపై కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నపిల్లలు వీధుల్లో తిరగాలంటే భయపడుతున్నారు. వృద్ధుల వెంటబడి కరుస్తున్నాయి. రహదారులపై బైక్‌లు వెళ్తుంటే కుక్కలు బైక్‌ను వెంబడిస్తు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ప్రజలకు బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిబ్బంది గార్లలో కుక్కలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని గార్ల పట్టణ ప్రజలు కోరుతున్నారు.



వీధుల్లో తిరుగుతున్న కుక్కల గుంపు

ఉపాధి హామీ ఎఫ్‌ఏ తొలగింపు



మహబూబాబాద్ రూరల్: మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు రాగా ఈజీఎస్ ఏపీఓ రమేష్ రెడ్డి బుధవారం విచారణ జరిపారు. ఎఫ్‌ఏగా వ్యవహరిస్తున్న సీనియర్ మేట్ సుధాకర్‌ను తొలగించి ఆయన స్థానంలో నరేష్‌ను తాత్కాలిక ఎఫ్‌ఏగా నియమించామని పంచాయతీ కార్యదర్శి కుటుంబరావు పేర్కొన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ మాట్లాడుతూ.. ఉపాధిలో అవినీతి అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, కూలీలకు చెల్లింపులు చేయకుండా ఇంటి వద్ద ఉన్నవారికి మస్టర్లు వేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, మల్లయ్య అశ్విని, నరేష్, యాదగిరి పాల్గొన్నారు.

క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారి దేవాలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు ఆధ్వర్యంలో సహ అర్చకులు గరుడ ప్రతిష్ఠ, ధ్వజారోహణ పూజలు నిర్వహించారు.

స్వయంపాలన దినోత్సవం



దంతాలపల్లి: మండలంలోని వాల్యాతండా ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

హుస్సేన్ నాయక్‌కు సన్మానం



మహబూబాబాద్ అర్బన్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా జాటోత్ హుస్సేన్ నాయక్ నియమితులైన సందర్భంగా హైదరాబాద్‌లోని హుస్సేన్ నాయక్ స్వగృహంలో మానుకోట బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ గిరిజన నాయకులు సిరికొండ సంపత్, మాలోత్ బాలు నాయక్, శ్యాంప్రసాద్, కోటేష్, సంతోష్ నాయక్, నాగేంద్రచారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు ఠాణూనాయక్



నెహ్రూసెంటర్: భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించి రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి ఠాణూనాయక్ అని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. బుధవారం ఠాణూనాయక్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ధరావత్ మోతీలాల్‌నాయక్, బాదావత్ రాంబాబునాయక్, లకావత్ పద్మబాయి, మాలోత్ సురేష్, భూక్య స్రవంతి, లక్ష్మీబాయి, బోడ దిలీప్ పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షుడిగా వేణుయాదవ్

నెహ్రూసెంటర్: తెలంగాణ యాదవ మహాసభ పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పెరుగు వేణుయాదవ్‌ను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ బుధవారం తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

డోర్నకల్: మండలంలోని జోగ్యాతండాకు చెందిన ఓ వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. డోర్నకల్ ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. జోగ్యతండాకు చెందిన చాందావత్ చిన్నా(50)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అపస్మారకస్థితికి చేరిన చిన్నాను కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న చిన్నా పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

పశువుల సంత టెండర్ రూ.19.80లక్షలు

మహబూబాబాద్: పశువుల సంత సంవత్సరానికి రుసుము వసూలు చేయు హక్కు పొందుటకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బహిరంగవేలం, సీల్డ్ టెండర్ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ టెండర్‌లో ఆర్.హరీశ్‌రెడ్డి అత్యధికంగా రూ.19,80,000 టెండర్ వేయగా ఆయనకు హక్కు కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ తెలిపాడు. దీంతోపాటు చికెన్ వ్యర్థాల సేకరణ టెండర్, కబేళా వేలం టెండర్ నిర్వహించారు. చికెన్‌వ్యర్థాల సేకరణ టెండర్‌లో జి.నరేష్ రూ.18లక్షలు టెండర్ కోడ్ చేసిందుకు ఆయనకు హక్కు కల్పించామన్నారు. కబేళా వేలానికి ఎవ్వరు కూడా హాజరుకాలేదన్నారు. ఈ టెండర్‌ను తిరిగి ఈనెల 23 నిర్వహించనున్నట్లు రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, ఆర్‌ఐ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.